మనం
కృష్ణా / గుంటూరు
ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు
శుక్రవారం । 10 । ఏప్రిల్ । 2026 । పేజీలు: 9



3 లో

## 16 నుండి స్వీయ గణన సదుపాయం

గుంటూరు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ






- నగర పాలక సంస్థ అధికారులతో సమీక్షా సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- త్వరలోనే నగరాభివృద్ధిపై సీఎంతో సమావేశం ఉంటుందని అధికారులకు తెలిపిన ఎంపీ
- సీఎం దృష్టికి నగర సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపడతామని వెల్లడి

9 లో

# అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

-విజయవాడ, మనంబ్యూరో



9 లో

## డ్రోన్ మిస్ట్‌తో కాలుష్యం కట్టడి!

నగరంలో వాయు నాణ్యత మెరుగుదలకు వీఎంసీ వినూత్న చర్యలు
కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ

-విజయవాడ, మనంబ్యూరో

## ఈ నెల 11న జ్యోతిరావు పూలే

# ద్విశతాబ్ది జయంతి

- పూలే జయంతి రాష్ట్ర పండుగగా అధికారిక నిర్వహణ
- విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంతోత్సవం నిర్వహణ
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



6 లో

# ఈ వేసవిలో ప్రోటీన్ అధికంగా ఉండే ఈ ఆహారాన్ని తీసుకోండి



**గాంధీనగర్,ఏప్రిల్ 9 మనం న్యూస్:** వేసవిలో జిమ్ సెషన్లు ఎంత అవసరమో, ఆరోగ్యకరమైన శరీర బరువును తీర్చిదిద్దడంలో, నిర్వహించడంలో ఆహారం కూడా అంతే ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. న్యూ ఢిల్లీలోని మాక్స్ హెల్త్కేర్ - డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దార్, కాలిఫోర్నియా బాదం, గ్రీక్ యోగర్ట్, సాల్మన్తో కూడిన సరళమైన, ప్రోటీన్ అధికంగా ఉండే ప్రణాళికను సిఫార్సు చేస్తున్నారు. మీ రోజును కొన్ని కాలిఫోర్నియా బాదంపప్పులతో ప్రారంభించండి. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఇ, మెగ్నీషియం పుష్కలంగా కలిగిన బాదం గింజలు అకస్మాత్తుగా శక్తి స్థాయి పెరగకుండా స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. సంపూర్ణ ప్రోటీన్ కోసం వీటిని రెండు ఉడికించిన గుడ్లతో జత చేయండి. గ్రిల్ చేసిన చికెన్ బ్రెస్ట్లు మిక్స్డ్ గ్రీన్స్, చెర్రీ టొమాటోలు , దోసకాయతో కలిపి తీసుకోండి. సాయంత్రం సమయాలలో ఒక టీస్పూన్ చియా గింజలు చల్లుకున్న గ్రీక్ యోగర్ట్తో శక్తిని పునరుద్ధరించుకోండి. ఉడికించిన క్వినోవా, ఆవిరి మీద ఉడికించిన బ్రోకలీతో పాటు బేక్ చేసిన సాల్మన్ ఫిల్లెట్తో రోజును ముగించండి. ఈ సులభమైన దినచర్య కండరాల నిర్మాణానికి మద్దతు ఇవ్వడం, ఆకలిని నియంత్రించడం, బరువు నిర్వహణకు సహాయపడటంపై దృష్టి పెడుతుంది. మధ్యాహ్నం పూట జీర్ణం కావడానికి కష్టంగా ఉండే అధిక కార్బోహైడ్రేట్లను నివారించండి. పరిమాణ నియంత్రణ, మంచి హైడ్రేషన్ , తేలికపాటి వ్యాయామంపై దృష్టి పెట్టండి. వేసవి ఎండలో కూడా మీరు ఫిట్గా, ఉత్సాహంగా ఉండటానికి ఈ సులభమైన, ఆచరణాత్మక చిట్కాలు సహాయపడతాయి.

# తనిష్క్ కొత్త ప్రచార ముఖచిత్రంగా రుక్మిణి వసంత్

**గుంటూరు, ఏప్రిల్ 9 మనం న్యూస్:** పవిత్రమైన అక్షయ తృతీయ పండుగ సమీపిస్తున్న తరుణంలో, టాటా సంస్థకు చెందిన భారతదేశపు ప్రముఖ ఆభరణాల బ్రాండ్ తనిష్క్, సహజ రత్నాల విభాగంలో తమ తాజా ఆభరణాలను రుక్మిణి వసంత్తో కలిసి ఆవిష్కరించింది. దక్షిణ భారతదేశంలో ఎల్లప్పుడూ రత్నాలు, కేవలం అలంకరణకు మించినవి; అవి సంప్రదాయం, గుర్తింపు, నిత్యజీవితపు సొగసుకు ప్రతీకలు. టెంపుల్ జ్యువెలరీ ప్రభావం నుండి ఉత్సాహభరితమైన వేడుకల వరకూ, ఈ ప్రాంతపు సౌందర్య భాషలో లోతుగా రత్నాలు పెనవేసుకు పోయాయి. కెంపులు, పచ్చలు , ఇతర ప్రకాశవంతమైన రాళ్ల వైభవాన్ని ఒక ప్రధాన భాగంగా దక్షిణాది స్వీకరించింది. దక్షిణ భారతదేశంలో తనిష్క్ కొత్త ముఖ చిత్రంగా రుక్మిణి వసంత్ ఆధునిక దక్షిణ భారత ఆభరణాలకు ప్రతిరూపంగా నిలుస్తున్నారు. సహజసిద్ధమైన సొగసు, ఉల్లాసకరమైన ఆధునికతతో 'హ్యూస్' స్ఫూర్తికి ప్రతిరూపంగా నిలుస్తున్నారు. వ్యక్తిత్వం, శాశ్వతమైన




సౌందర్యం కలిసే తాజా కలెక్షన్ ఇది. ఈ కొత్త ప్రచారానికి కేంద్రబిందువు రుక్మిణి వసంత్. ఆమెను ఈ ప్రచారానికి ముఖచిత్రంగా, సమకాలీన దక్షిణ భారత మహిళకు ప్రతీకగా పరిచయం చేశారు.

# వెసిపి మహిళలపై, నాయకుల పై అసత్య ఆరోపణలు ఏబీఎన్ రాధాకృష్ణ మానుకోవాలి



- **జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ లో తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసిన వైసీపీ నేతలు**

**జగ్గయ్యపేట ఏప్రియల్ 9 మనం న్యూస్ః** ఏబీఎన్ ఛానల్లో ప్రసారమైన కార్యక్రమంలో మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ రాధాకృష్ణపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్లో ఎస్త్రు టు శంకర్ నాయక్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, మీడియా సంస్థలు సమాజానికి మార్గదర్శకంగా ఉండాల్సిన బాధ్యత కలిగి ఉండాలి, కానీ ఏబీఎన్ ఛానల్లో వచ్చిన వ్యాఖ్యలు మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో తప్పు సందేశం పంపడమే కాకుండా మహిళల పట్ల అవమానకర వాతావరణాన్ని సృష్టిస్తాయని పేర్కొన్నారు. అందువల్ల రాధాకృష్ణపై తక్షణమే కేసు నమోదు చేసి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు బజార్ సాయి, జిల్లా పంచాయతీరాజ్ కార్యదర్శి శీలం మంగారావు, జిల్లా రైతు విభాగ కార్యవర్గ సభ్యులు దుర్గాప్రసాద్, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి గోట్టిపాళ్ళ సురేష్, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జవాజి నరసింహారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావతు రాజు, వాణిజ్య అధ్యక్షులు డేరంగుల శీను, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పాదరక్షలపై క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను ప్రవేశపెట్టిన పారాగాన్




**గాంధీనగర్, ఏప్రిల్ 9 మనం న్యూస్:** భారతదేశంలో ఎక్కువమంది విశ్వసించే పాదరక్షల బ్రాండ్ పారాగాన్, మహిళల పాదరక్షల కలెక్షన్ క్యాష్బ్యాక్ ఆఫర్ను ప్రకటించింది. ఈ ఆఫర్ కింద, వినియోగదారులు ఒక సులభమైన క్యూఆర్-ఆధారిత ప్రక్రియ ద్వారా రూ. 30 తక్షణ క్యాష్బ్యాక్ను ఖచ్చితంగా పొందగలరు. ప్రతి ఉత్పత్తి, ట్యాగ్ స్కాన్ చేయగల క్యూఆర్ కోడ్తో వస్తుంది. దీనిని స్కాన్ చేయడం ద్వారా క్యాష్బ్యాక్ పేజీని చేరుకోవచ్చు. వోచర్ కోడ్, ప్రాథమిక వివరాలను నమోదు చేయడం ద్వారా వినియోగదారులు త్వరగా క్యాష్బ్యాక్ను క్లెయిమ్ చేసుకోవచ్చు, తద్వారా పారాగాన్ ఫ్యాషన్ పరంగా అద్వితీయమైన శైలిలను అదనపు విలువతో పొందేటప్పుడు సౌకర్యవంతమైన అనుభవాన్ని పొందవచ్చని పారాగాన్ ఫుట్వేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ - మార్కెటింగ్ అండ్ ఐటి, సచిన్ జోసెఫ్ పేర్కొన్నారు.

## అద్వానంగా రహదారులు

**వీరులపాడు ఏప్రిల్ 09, మనం న్యూస్ః** మండలంలో ఎక్కడ చూసిన గుంతలా రహదారులు, ముఖ్యముగా ద్విసక్ర వాహన దారులు ఫ్యామిలీ తో బళ్ళు నడపటానికి ఇబ్బంది పడుతున్నారు. ఎన్. డి. ఏ. కూటమి వచ్చి రెండు సంసారాలు కావస్తున్న కనీసం గుంతలు పూడటం లేదు, అంతే కాకుండా ముందు పెద్ద వాహనాలు వేళ్ళు తున్నప్పుడు దుమ్ము లేవటం వలన వెనుక వస్తున్నా వాహనం వారికీ ఏమి కనిపించటం లేదు. ముఖ్యముగా బోధవాడ, వెల్లంకి, పల్లెంపల్లి రహదారి గోరం గా తయారైంది. కావున ఇప్పటికైనా కూటిమి నాయకులు శ్రద్ద చూపి రహదారులు గుంతలు పుడిసే కార్యక్రమం మీద శ్రద్ద చూపుతారు అని ప్రజలు కోరుకుంటూన్నారు.



# సైకాలజి ఆఫ్ సస్టైనబిలిటీ పుస్తకం ఆవిష్కరణ

- **ముఖ్య అతిథిగా ఆప్సీ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ విజయభాస్కర్**




**మంగళగిరి, ఏప్రిల్ 09, మనం న్యూస్ ః** మంగళగిరిలోని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో బుధవారం సైకాలజీ ఆఫ్ సస్టైనబులిటీ అనే పుస్తకాన్ని ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్, డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ విజయభాస్కర్ ఆవిష్కరించారు. ఆధునిక పోకడల్లో మనస్తత్వం శాస్త్రం యొక్క సుస్థిరత అనే అంశాలను విశదీకరించి ఈ పుస్తకాన్ని రచించారని రచయిత లుగా ఉన్న సైకాలజీ విభాగం హనరరీ ప్రొఫెసర్ టిడి. విమల, విజయవాడ ఇగ్నో రిజినల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత, సైకాలజిస్ట్ డాక్టర్ భవిశెట్టి రమేష్ లను అభినందించారు. నేటి కాలంలో అన్ని వయసుల వారు ఎదుర్కొంటున్న అనేక మానసిక రుగ్మతలను ఎదుర్కొనే అంశాలు సూచనలు ఇటువంటి పుస్తకాలు లో తగు సమాచారం ఉంటుందని అన్నారు. ఇలాగే ఇతర అంశాలను కూడా పుస్తక రూపంలోకి తీసుకు రావాలని రచయిత లకు సూచించారు. అలాగే పర్యావరణం, గ్లోబల్ వార్మింగ్, చైల్ సైకాలజీ వంటి అంశాలను కూడా రానున్న రోజుల్లో పాఠ్యంశాలుగా తీసుకు వస్తా మని పేర్కొన్నారు. ముఖ్యం గా మొబైల్ అడిక్షన్ పై చిన్న పిల్లల నుంచి అవగాహనా కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశోదనా పత్రాల రచయితలు డాక్టర్ ఎం.వసంతరావు, డాక్టర్ కె. మధుబాబు, జె.అనిల్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా, బాలికా శిశు అభివృద్ధి అధికారి విశ్వభారతి, వన దుర్గ, ప్రసాద్, డెల్ఫిన్, సోహన్, మౌనిష్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఏవియేషన్ మలేషియాతో చెన్నైస్ అమృత ఇంటర్నేషనల్ ఏవియేషన్ కాలేజ్ అవగాహన ఒప్పందం




**గాంధీనగర్, ఏప్రిల్ 9 మనం న్యూస్:** భారతదేశంలోని ప్రముఖ విమానయాన శిక్షణా సంస్థలలో ఒకటైన చెన్నైస్ అమృత ఇంటర్నేషనల్ ఏవియేషన్ కాలేజ్, ప్రపంచ విమానయాన నైపుణ్యాన్ని నేరుగా తమ క్యాంపస్కు తీసుకురావడానికి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఏవియేషన్ మలేషియాతో ఒక వ్యూహాత్మక అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని చేసుకుంది. విద్యార్థుల ఆచరణాత్మక అనుభవాన్ని బలోపేతం చేయడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, ప్రపంచ వ్యాప్తంగా విమానయాన రంగం కోసం పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను వారికి అందించడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఫ్యూచర్ డ్రీమ్ అకాడమీ మలేషియా ఛైర్మన్ కలైయరసన్, ఫ్యూచర్ డ్రీమ్ అకాడమీ మలేషియా సీఈఓ జైనానక్ సింగ్ సమక్షంలో, చెన్నైస్ అమృత గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ బూమీ నాథన్, యూనికామ్ మలేషియా డీన్ ఉమర్ అబ్దిల్లా అన్వర్ ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి చెన్నైస్ అమృత ఇంటర్నేషనల్ ఏవియేషన్ కాలేజ్ సీఓఓ బానుమతి, డీన్ సురేన్, ప్రిన్సిపాల్ డాక్టర్ రాహుల్, హెచ్ఓడి అరుణ్ హాజరయ్యారు.

# పూర్తిగా డిజిటల్ విధానంలో జన గణన



**ఫిరంగిపురం/ మేడికొండూరు ఏప్రిల్ 9 :(మనం న్యూస్ ప్రతినిధి)** జనాభా గణన పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి అన్నారు. ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లకు జన గణనపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఫిరంగిపురం, మేడికొండూరు మండలాల్లో డిఆర్ఓ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న తొలి జనాభా గణనగా ప్రత్యేకత సంతరించుకుందన్నారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు ప్రజలకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పక్కాగా ధృవీకరించాలని స్పష్టం చేశారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2027 జనాభా గణన (ఇ్ఘుటుటు-2027) రెండు దశల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొదటి దశగా ఇండ్ల జాబితా మరియు గృహ గణన (హౌ్ఘ ఔజ్టీటజీజ హౌఆజీజ ఇ్ఘుటుటు) నిర్వహించాలని చెప్పారు. ఇందులో ప్రతి ఇంటి వివరాలు, గృహ పరిస్థితులపై సమాచారం సేకరించడం జరుగుతుందని అన్నారు రెండవ దశగా జనాభా గణన (క్ౌఇజ్ఞ్బాజ్ౌ ఉ్ఞఖ్ఘ్చటృజ్ౌ) చేపట్టడం జరుగుతుందని అన్నారు ఎన్యూమరేటర్లు తమ స్మార్ట్ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్లను ఉపయోగించి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. మొదటి దశకు సంబంధించి అవసరమైన అన్ని ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు ఫీల్ ట్రైనర్లను ఎంపిక చేసి వారికి తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందని మండలాలు మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీల పరిధిలో ఎన్యూమరేషన్ బ్లాకులు గుర్తించి వాటికి అనుగుణంగా ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లను నియమించడం జరిగిందని చెప్పారు. ఎంపికైన సిబ్బందికి ఏప్రిల్ 9 నుండి నెలాఖరు వరకు నాలుగు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ శిక్షణలో ఫీల్ స్థాయిలో డేటా సేకరణ విధానం మొబైల్ యాప్ వినియోగం పరిధుల గుర్తింపు ల్యాండ్మార్కుల గుర్తింపు డేటా భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# 16 నుండి స్వీయ గణన సదుపాయం



● గుంటూరు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ

**గుంటూరు, ఏప్రిల్ 9( మనం న్యూస్ ప్రతినిధి)**: జనాభా గణనలో భాగంగా ప్రజలకు స్వీయ గణన సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు జనాభా గణనపై జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మండలాల్లో గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు పక్కాగా ధృవీకరించాలని స్పష్టం చేశారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2027 జనాభా గణన (ఇ్ఘుటుటు-2027) రెండు దశల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొదటి దశగా ఇండ్ల జాబితా మరియు గృహ గణన (హౌ్ఘ ఔజ్టీటజీజ హౌఆజీజ ఇ్ఘుటుటు) నిర్వహించాలని చెప్పారు. ఇందులో ప్రతి ఇంటి వివరాలు, గృహ పరిస్థితులపై సమాచారం సేకరించడం జరుగుతుందని అన్నారు రెండవ దశగా జనాభా గణన చేపట్టడం జరుగుతుందని అన్నారుపూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న తొలి జనాభా గణనగా ప్రత్యేకత సంతరించుకుందన్నారు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ఎన్యూమరేటర్లు తమ స్మార్ట్ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్లను ఉపయోగించి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు మొదటి దశకు సంబంధించి అవసరమైన అన్ని ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభమయ్యాయన్నారు మాస్టర్ ట్రైనర్లు, ఫీల్ ట్రైనర్లను ఎంపిక చేసి వారికి తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందని, మండలాలు మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీల పరిధిలో ఎన్యూమరేషన్ బ్లాకులు గుర్తించి, వాటికి అనుగుణంగా ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లను నియమించామనిఎంపికైన సిబ్బందికి ఏప్రిల్ 9 నుండి నెలాఖరు వరకు నాలుగు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ శిక్షణలో ఫీల్ స్థాయిలో డేటా సేకరణ విధానం మొబైల్ యాప్ వినియోగం పరిధుల గుర్తింపు ల్యాండ్మార్కుల గుర్తింపు, డేటా భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాలో జనాభా గణన విజయవంతంగా పూర్తి చేయుటకు తోడ్పడాలని చెప్పారు ప్రజలందరికీ జనాభా గణన కార్యక్రమంపై సమాచారం అందించి విజయవంతం కావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు

# భావితరాల మానసిక ఆరోగ్యానికి పునాదులు వేద్దాం



**గుంటూరు, ఏప్రిల్ 9 ( మనం న్యూస్ ప్రతినిధి)**: భావి తరాల మానసిక ఆరోగ్యానికి పునాదులు వేద్దామని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పిలుపునిచ్చారు పోషణ పఖ్వాడ పక్షోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు ముఖ్యంగా ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల మానసిక ఆరోగ్యం మెరుగుదల థీమ్ తో పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ పక్షోత్సవాలు ఏప్రిల్ 9 నుండి 23వ తేదీ వరకు జరుగుతుందని చెప్పారు పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు ఇందులో అన్ని శాఖలను సమన్వయం చేయాలని ప్రజా ప్రతినిధులను సైతం భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని ఆయన సూచించారు ఆరు సంవత్సరాల చిన్నారులలో మానసిక ఆరోగ్యం పెంపుదలకు అవసరమగు అన్ని కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యంగా స్క్రీన్ టైం బాగా తగ్గించాలని అన్నారు. తల్లిదండ్రులు చిన్నారులతో ఎక్కువసేపు సమయం గడపడం బంధువులు స్నేహితులతో బంధుత్వాలను పిల్లలకు తెలియజేసి వారితో మంచి స్నేహభావం పెరుగుటకు అవకాశం కల్పించడం ఆటపాటల వైపు దృష్టి మరల్చటం వంటి కార్యక్రమాల ద్వారా స్క్రీన్ టైం కు దూరంగా పెట్టవచ్చని చెప్పారు బంధుత్వాల వలన మానసిక ఆరోగ్యం పెరుగుతుందని యుక్త వయసులో చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండగలరని చెప్పారు. బంధుత్వాలుకుటుంబ వ్యవస్థ ప్రోత్సాహం ఉండటం వలన డిప్రెషన్ వంటి అంశాలకు లోను కాకుండా ఉండగలరని చెప్పారు. పక్షోత్సవాల్లో భాగంగా తల్లిదండ్రులకు ప్రజలకు పోషకాహార విలువలు, పోషకాహార వంటలు చేయడం రంగోలి రక్తహీన తగ్గించడం అంశాల పట్ల పోటీలను నిర్వహించడం వలన అవగాహన కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో న్యూక్లియర్ ఫ్యామిలీస్ ఏర్పడడమే కాకుండా తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగ నిర్వహణకు వెళ్లడంతో చిన్నారులు ఒంటరిగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఇటువంటి పరిస్థితుల నుండి వారి భావోద్వేగాలను కాపాడుటకు తల్లిదండ్రులు ఎక్కువ సమయం కేటాయించవలసిన అవసరం ఉందని సూచించారు ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన మాట్లాడుతూ ఏప్రిల్ 9 నుండి 23వ తేదీ వరకు జరిగే పోషణ పఖ్వాడ కార్యక్రమంలో చిన్నారులు స్క్రీన్ కు దూరంగా ఉండటం మంచి బంధుత్వాలు ఏర్పాటు చేయడం ప్రాసెస్డ్ ఆహారానికి దూరంగా ఉంచడం వంటి అంశాల పట్ల గ్రామ మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు స్థాయిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలిజిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

# జనగణన - 2027 విజయవంతానికి ప్రజలు సహకరించాలి




● నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు నగర పాలక సంస్థ ఏప్రిల్ 9( మనం న్యూస్ ప్రతినిధి)**: భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2027 జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నగర ప్రజలందరూ నగర పాలక సంస్థకు పూర్తిస్థాయిలో సహకరించాలని గుంటూరు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొలిసారిగా జనాభా గణనను పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతుందన్నారు. గుంటూరు నగరంలో 3 చార్జిల్లో (3 నియోజకవర్గాల పరిధిలో) జన గణనకు 1306 మంది ఎన్యూమరేటర్లను, 201 సూపర్వైజరీ అధికారులను నియమించామన్నారు. ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో తమ స్మార్ట్ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్లను ఉపయోగించి వివరాలను నమోదు చేస్తారన్నారు. అలాగే ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునేలా 'స్వీయ గణన' సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని, se.census.gov.in వెబ్సైటు ద్వారా ఈ సదుపాయం ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు ఇలా ప్రజలు స్వయంగా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు తదుపరి దశలో ధృవీకరిస్తారన్నారు మొదటి దశ నిర్వహణకు సంబంధించి నగర పరిధిలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని, ఎన్యూమరేటర్లకు ఈ నెల 15 నుండి 17 వరకు తొలి బ్యాచ్, 21 నుండి 23 వరకు తుది బ్యాచ్ లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ శిక్షణలో డేటా సేకరణ విధానం మొబైల్ యాప్ వినియోగం ల్యాండ్మార్కుల గుర్తింపుతో పాటు డేటా భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నామన్నారు. జన గణన కోసం ఏ విధమైన డాక్యుమెంట్స్ అవసరం లేదని కేవలం ఇంటిలోని వారు ఇచ్చే సమాచారంను ఎన్యూమరేటర్లు మొబైల్ యాప్ లో అప్ లోడ్ చేస్తారని పేర్కొన్నారు సేకరించిన సమాచారం అత్యంత గోప్యంగా ఉంచబడుతుందని స్పష్టం చేశారు

## నగర పాలక సంస్థ, గుంటూరు

# 2026-27 ఆస్తి పన్నుఎర్లీ బర్డ్ ఆఫర్ లో ముందస్తుగా చెల్లిస్తే అసలుపై 5 శాతం రాయితీకీ నెలాఖరు వరకే గడువు



**గుంటూరు ఏప్రిల్ 9 నగరపాలక సంస్థ( మనం న్యూస్ ప్రతినిధి)**: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2026-27) సంబందించిన ఆస్తి పన్నును ముందస్తుగా ఏప్రిల్ నెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లించే వారికి ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీని రాష్ట్ర పురపాలక శాఖ అప్డేట్ చేసిన వెబ్ సైట్ ను గురువారం నుండి వినియోగం లోకి తీసుకువచ్చింది కావున ప్రజలు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తంగా ఈ నెల 30 లోపు చెల్లించే వారికి మాత్రమె 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని అలాగే ఆస్తిపన్ను ఖాళీ స్థలాల పన్నుబకాయిదారులకు చివరి అవకాశంగా బకాయిల పై వడ్డీలో 50 శాతం రాయితీ ఈ నెలాఖరు వరకు పొడిగించింది కావున నగర పాలక సంస్థకు బకాయిలున్న వారు ఒకే సారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని కూడా వర్తిస్తుందన్నారు నగరంలోని ఆస్తి ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు ఆస్తి పన్నుదారులకు సౌలభ్యంగా జిఎంసి ప్రధాన కార్యాలయం సర్కిల్ కార్యాలయంలోని ట్యాక్స్ కలెక్షన్ కోసం అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశామని ప్రతి రోజు ఉదయం 7 నుండి రాత్రి 9 గంటల వరకు పని చేసేలా సిబ్బందికి షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించామన్నారు ఆస్తి పన్ను చెల్లింపు కొరకు వచ్చే వారి కొరకు వేసవి దృష్ట్యా కౌంటర్ల వద్ద టెంట్లు త్రాగునీరు మరియు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడానికి అధికారులను ఆదేశించామన్నారు

# రాధాకృష్ణ ఒక 'యెల్లో వైరస్'



- మహిళల జోలికొస్తే బూడిదవుతావు : వెలంపల్లి

విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 9(మనం న్యూస్): పత్రికా రంగం పేరుతో బ్రోకర్ రాజకీయాలు చేస్తూ,మహిళా లోకాన్ని కించపరుస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు నిప్పులు చెరిగారు.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు,రాధాకృష్ణ బరితెగింపుపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వెలంపల్లి అనంతరం మీడియాతో మాట్లాడుతూ అత్యంత కరుకుగా స్పందించారు.'రాధాకృష్ణ ఒక పత్రికా యజమాని కాదు, నైతిక విలువలు లేని ఒక వికృత మనస్తత్వవాది.చంద్రబాబు చంకలో కూర్చుని,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలపై విషం కక్కడం రాధాకృష్ణకు నిత్యకృత్యమైంది.మహిళల వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ వార్తలు రాస్తున్న రాధాకృష్ణకు ఇంట్లో ఆడవాళ్లు లేరా? అని ప్రశ్నిస్తున్నాం.పత్రికా స్వేచ్ఛ అనేది నీ ఇంటి సొత్తు కాదు.నీవు రాసే రాతలు,చేసే కూతలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి.రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను అడ్డం పెట్టుకుని మహిళల గౌరవంతో ఆడుకుంటే సహించేది లేదు,'అని వెలంపల్లి హెచ్చరించారు.రాధాకృష్ణ లాంటి వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమని, ఇటువంటి 'నీచ బుద్ధి' ఉన్న వ్యక్తిని వెంటనే కటకటాల వెనక్కి నెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.'రాధాకృష్ణా నీ అరాచకాలను ఇకపై సాగనివ్వం. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిన్ను వీధి వీధినా తరిమి కొడతారు.పోలీసులు తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి రాధాకృష్ణను అరెస్ట్ చేయాలి.చట్టం తన పని తాను చేయకపోతే,మహిళా లోకం తిరగబడి బుద్ధి చెబుతుంది,'అని అత్యంత ఘాటుగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వెలంపల్లి గారితో పాటు మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు పాల్గొన్నా రు.

# పారిశుధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యంపై శానిటరీ ఇన్స్పెక్టర్ సస్పెండ్

- ముగ్గురు కార్యదర్శులకు షోకాజ్
- కమిషనర్ మయూర్ అశోక్



నగరపాలక సంస్థ గుంటూరు ఏప్రిల్ 9 (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరు నగర ప్రజారోగ్య రక్షణలో కీలకమైన పారిశుధ్య నిర్వహణలో అధికారులు కార్యదర్శుల నిర్లక్ష్యాన్ని సహించబోమని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు గురువారం బాలాజీ నగర్ ఎల్సీ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనుల తీరును పరిశీలించి పారిశుధ్య పనులు సక్రమంగా జరగకపోవడంపై 3 వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్ (ఇంచార్జి) బి.రాజేశ్వరిని విధుల నుండి సస్పెండ్ 16, 18, 19 సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు సాగర్ ఏసమ్మ హనుమాన్ సింగ్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సిఎంఒహెచ్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య పనుల్లో ప్రజలు సంతృప్తి చెందేలా పనితీరు మెరుగుపరుచుకోవాలని ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ప్రజారోగ్య అధికారులు మరియు సచివాలయ కార్యదర్శుల పనితీరులో ఆశించిన మార్పు రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు బాలాజీ నగర్ రాజీవ్ గృహకల్ప మెయిన్ రోడ్ చెత్త కుప్పలు డ్రైన్ లో మురుగు పారుదల లేకుండా ఉండడం సచివాలయ కార్యదర్శులు పిన్ పాయింట్ ప్రోగ్రాం ప్రకారం క్షేత్ర స్థాయిలో పనులు చేయించకపోవడం డివిజన్ లో బాధ్యతాయుతంగా పారిశుధ్య పనులను పర్యవేక్షణ చేయడంలో ఇన్స్పెక్టర్ నిర్లక్ష్యంపై ఇన్స్పెక్టర్ ని విధుల నుండి సస్పెండ్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు ఇప్పటికే శ్రీనగర్ ప్రాంతంలో ఇన్స్పెక్టర్ కార్యదర్శులకు షోకాజ్ లు జారీ చేసినా విభాగ పనితీరు మెరుగుదల లేదని ఇక నుండి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం చేయడం కార్మికుల నూరు శాతం హాజరుపై ప్రజారోగ్య అధికారులు కార్యదర్శులు వహిస్తున్న నిర్లక్ష్యానికి వారే భాధ్యత వహించాల్సి వస్తుందన్నారు డిప్యూటీ కమిషనర్లు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఎవరైనా పనితీరు సరిగా లేకుంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు వార్డ్ ల వారిగా భవన నిర్మాణ వ్యర్థాలు శనివారం నాటికి క్లియర్ చేయాలన్నారు బాలాజీ నగర్ రాజీవ్ గృహ కల్ప వద్ద జరుగుతున్న డ్రైన్ వర్క్ వేగం చేపట్టాలని నిర్మాణ అనంతరం వ్యర్థాలను సదరు కాంట్రాక్టరే తొలగించాలని డిఈఈకి స్పష్టం చేశారు. త్రాగునీటి సరఫరా సమయాల్లో క్లోరిన్ తో పాటు అమ్మోనియా నైట్రేట్ పరీక్షలు చేయాలని కలుషిత నీటి సరఫరా జరిగితే సంబందిత ఎమినిటి కార్యదర్శితో పాటు ఏఈ డిఈఈలు భాధ్యత వహించాలన్నారు. పర్యటనలో ఎస్ఈ ఆయూబ్ ఖాన్ డిఈఈ హనీఫ్ ఇంజినీరింగ్ ప్రజారోగ్యాధికారులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆత్మీయ నాయకుడికి ఘనంగా జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 9 (మనం న్యూస్): కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు కరిమికొండ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు వసంత కృష్ణ ప్రసాద్ అని కొనియాడారు. గతంలో చరిత్రాత్మక విజయం సాధించిన ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాప్ చైర్మన్ రవినాయుడు అధ్యక్షతన సమావేశం



విజయవాడ తూర్పు ఏప్రిల్ 9 (మనం న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు అధ్యక్షతన ఈరోజు విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయంలో 88వ శాప్ బోర్డు సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని క్రీడాకారుల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి బోర్డు పలు నిర్ణయాలను ఆమోదించింది.రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించి, వారికి క్రీడా అకాడమీలలో ప్రవేశం కల్పించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. అదేవిధంగా, రానున్న మే నెలలో వార్షిక సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణకు కూడా అనుమతి ఇచ్చింది.రాష్ట్రవ్యాప్తంగా క్రీడ పరిపాలనలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్-2025 అమలుకు బోర్డు ఆమోదం తెలిపింది. అలాగే, రానున్న ఏషియన్ గేమ్స్-2026లో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొనే క్రీడాకారులకు ముందస్తు ఆర్థిక సహాయం అందించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో శాప్ ఎండీ భరణి ఐఎఫ్ఎస్ బోర్డు సభ్యులు మరియు శాప్ పరిపాలన అధికారి శ్రీ వెంకట రమణా నాయక్ పాల్గొన్నారు.

# నవకార్ మహా మంత్రంతో మానసిక ప్రశాంతత



- జైనుల ప్రపంచ నవకార్ మహా మంత్ర దివస్
- జైన సంఘీయుల అభ్యున్నతికి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపిన ఎంపీ కేశినేని చిన్ని

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 9 ( మనం న్యూస్): తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో నవకార్ మహామంత్ర దివస్ పాల్గొన్న వేలాది మంది జైన సంఘీయులు నవకార్ మహా మంత్రం పఠించినా, విన్నా మానసిక ప్రశాంతత లభిస్తుందని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జె ఐ టి ఓ )ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో గురువారం జరిగిన ప్రపంచ నవకర్ మంత్ర దివస్ ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని చిన్నికి వేలాదిమంది జైన్ లు, జైన్ సంఘ పెద్దలు ఘన స్వాగతం పలికారు.ముందుగా భగవాన్ మహవీర్ చిత్రపటానికి నమస్కరించి వేదికపై ఉన్న రాజ్ నమతా శ్రీజీ ఆశీస్సులు తీసుకున్నారు. జైన్ కుటుంబ సభ్యులందరికీ ప్రపంచ నవకర్ మహా మంత్ర దివస్ శుభాకాంక్షలు తెలిపారు. జైన పెద్దలు, సోదర , సోదరీ మణులతో కలిసి కొద్దిసేపు నవకర్ మహామంత్ర పఠనం చేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో మహామంత్ర దివస్ వేడుకలలో పాల్గొని కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా ఇచ్చిన సందేశాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సైతం విన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల్లో, సుమారు 9000 సెంటర్లలో ప్రపంచ నౌకార్ మహామంత్ర దివస్ కార్యక్రమం ను ఏక కాలంలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. విజయవాడలో వేలాది మంది జైన సోదరీ, సోదరులు మహామంత్ర దివస్ లో పాల్గొనడం ఓ పండుగ వాతావరణంను తలపిస్తోందన్నారు. ఢిల్లీ నుంచి కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా సైతం అక్కడ వేడుకలలో పాల్గొని సందేశం ఇవ్వడం, విజయవాడలో తాను ఇక్కడ మహామంత్ర దివస్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నవకార్ మహా మంత్రం అనేది మనసుకి ప్రశాంతతను, స్థిరత్వాన్ని, ప్రతి ఒక్కరిలోనూ సమాన భావాన్ని ప్రసాదించే ఒక పవిత్ర శక్తి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జైన్ గురువుల ఆచారాలను పాటించడం వల్లే ప్రపంచ స్థాయి నాయకుడిగా ఎదిగారని, మోదీ మనసు ప్రశాంతంగా ఉండడానికి ఈ మంత్రమే కారణమని తెలుస్తోందన్నారు. అరిహంతులు, సిద్ధులు, ఆచార్యులు వంటి మహోన్నత గురువులు చూపిన బాటలో శాంతియుత సమాజంలో అహాన్ని వీడి నడవడమే నవకర్ మహ మంత్ర ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. బయట ఉన్న శత్రువుల కంటే మనలోని అహంకారం, కోపం, లోభితనం వంటి ప్రతికూల ఆలోచనలను జయించడమే నిజమైన విజయమని భగవాన్ మహావీరుడు బోధించారని, ఆ మార్గంను అనుసరించి జైనులు ధన్యత పొందుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం తన కోపాన్ని విడనాడి శాంతియుత భావాలతో పరోక్షంగా జైన్ మత సిద్ధాంతాలతో నడుస్తున్నారని, ప్రభుత్వ పరంగానూ జైనుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.విజయవాడ నగరాన్ని గొప్ప వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దడంలో జైన్ సమాజం చేసిన కృషి మరువలేనిదన్నారు. పేద ప్రజల కోసం జైన్ సమాజం నిర్వహిస్తున్న విద్యా, వైద్య మరియు అన్నదాన కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమైనవని, జైన్ సమాజం కోరిన విధంగా స్కూల్ , హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత మంత్రులను కలిసి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఎంపీ శివనాథ్ తెలిపారు. విజయవాడ నగరం అభి వృద్ధి , ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో జైన సమాజం, జైన్ యువత చురుకైన పాత్ర పోషించాలని కోరారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జీఐటీఓ) విజయవాడ చాప్టర్ చైర్మన్ కమలేష్ జైన్ ఫోలోముతా మాట్లాడుతూ.విజయవాడ నగరంలో జైనులకు ఏ సమస్య వచ్చినా, తెలియజేయగానే ఆ సమస్య పరిష్కారంకు ఎంపి కేశినేని చిన్ని కృషి చేస్తున్నారని అందుకు జైన సమాజం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ నవకార్ మహామంత్ర దివస్ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ సైతం పాల్గొనడం తమ కెంతో సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జె ఐ టి ఓ ) విజయవాడ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ప్రతినిధులు దినేష్ కుమార్ జైన్, మనీష్ కుమార్, రాకేష్ కుమార్ జైన్, మనీష్ కుమార్ జైన్, కుండమ్మాల్ గాంధీ, ప్రవీణ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి పేదలకు ప్రాణాధారం



- **ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు**

విజయవాడ సెంట్రల్ ,ఏప్రిల్,8,(మనం న్యూస్): గురువారం సాయంత్రం బి ఆర్ టి ఎస్ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయం 29వ డివిజన్ మధురానగర్ 33 డివిజన్ సత్యనారాయణపురం కు చెందిన పలువురు లబ్ధిదారులక్కు 2.94 లక్షల రూపాయలు విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండాఉమామహేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్ ) పేద ప్రజలకు వరంలా మారింది, అనారోగ్యంతో బాధపడుతూ, భారీ వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న వారికి ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందుతోంది. అనారోగ్యం కారణంగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న అనేక మంది ప్రజలు లక్షల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి, అలాంటి సమయంలో బాధితులు తమ వైద్య బిల్లులతో ఎమ్మెల్యే కార్యాలయాన్ని ఆశ్రయిస్తే, వారి అభ్యర్థనలను స్వీకరించి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించడం జరుగుతోంది .అక్కడ వారి పరిస్థితిని వివరించి, అర్హత ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు మంజూరు చేయబడుతున్నాయి, అనంతరం ఆ చెక్కులను తిరిగి నియోజకవర్గానికి తీసుకువచ్చి, గౌరవప్రదంగా బాధితులకు అందజేశారు. లబ్ధిదారులకు మొత్తం ర్వు.2.94 లక్షలవిలువైన చెక్కులు అందజేశారు, ఈ సహాయం వారి వైద్య ఖర్చులను తగ్గించడంలో ఎంతో ఉపశమనం కలిగించింది. ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకుని పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే కార్యాలయం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోంది అని,ప్రజల సమస్యలను గౌరవప్రదంగా పరిష్కరించడం ద్వారా నమ్మకం బలపడుతోంది అని,ప్రజలు చూపిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో:- మాజీ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సింగం వెంకన్న, 33వ డివిజన్ ఇంచార్జ్ గార్లపాటి విజయ్ కుమార్, 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, అడపా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని మహనీయుడు అన్న ఎన్టీఆర్



- **సంక్షేమ పథకాలకు ఆద్యుడు అన్న ఎన్టీఆర్**
- **అమరావతికి మద్దతు ఇవ్వని వైసీపీని భూస్థాపితం చేయండి**
- **అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ**
- **భారీ ర్యాలీతో జనసంద్రంగా మారిన మైలవరం**

మైలవరం ఏప్రిల్ 09 మనం న్యూస్: మరణం లేని మహనీయుడు అన్న ఎన్టీఆర్ అని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు చేత భారీ కేకును అభిమానులు కట్ చేయించారు. భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా జిల్లా పరిషత్తు హైస్కూలు వద్ద నుంచి తారకరామ నగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తో పాటు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనూరాధ, మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, పాల్గొన్నారు. జోహార్ ఎన్టీఆర్, జై టీడీపీ, జై చంద్రబాబు అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ 'సంక్షేమ పథకాల అమలుకు ఆద్యుడు అన్న ఎన్టీఆర్. పేదల అభ్యున్నతికి అన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే వివిధ రాష్ట్రాలకు మార్గదర్శనమయ్యాయి. ప్రస్తుతం పేదలకు రూ.4 నుంచి 15 వేల వరకు లభిస్తున్న పింఛన్ పథకాన్ని ప్రవేశ పెట్టింది అన్న ఎన్టీఆర్. పేదలకు పింఛన్ పథకం అన్న ఎన్టీఆర్ ఆలోచనల్లో నుంచి ఉద్భవించినదే. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆయన ఆశయాలు పుణికి పుచ్చుకుని తెలుగుదేశం పార్టీని నడిపిస్తున్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ప్రజలకు సేవలు అందిస్తోంది. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అన్న ఎన్టీఆర్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అన్న ఎన్టీఆర్ ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా ఆయన చెరగని ముద్ర వేసుకున్నారు. అమరావతి రాజధాని ఆంధ్రుల కల. సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం కృషితో చట్టబద్ధత లభించింది. ఏబీన్ రాధాకృష్ణ ఏమి తప్పు మాట్లాడలేదు. జగన్మోహన్ రెడ్డి చెప్పిన 'మావిగన్' నుంచి దృష్టి మరల్చడానికి సిగ్గులేకుండా పత్రికా కార్యాలయంపై దాడులు చేస్తున్నారు. బ్లూ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నీలిమీడియాను బహిష్కరించండి. అమరావతికి మద్దతు ఇవ్వని వైసీపీని భూస్థాపితం చేయండి. ' అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాల కొటేశ్వరరావు (బాల), తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల స్థలాలు , ఇళ్ల పట్టాల సమస్యను వెంటనే పరిష్కరించాలి

- **సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు డిమాండ్**

మంగళగిరి, ఏప్రిల్ 09, మనం న్యూస్: పేదల ఇళ్ల స్థలాలు మరియు పట్టాల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. మండలంలోని కాజా పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు ఎంతో కాలంగా ఇళ్ల పట్టాల కోసం నిరీక్షిస్తున్నారని, గతంలో అనేకమార్లు ఆందోళనలు నిర్వహించినప్పటికీ సమస్య కొలిక్కి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి హామీలు ఇచ్చి రెండేళ్లు గడిచినప్పటికీ పరిష్కారం నోచుకోలేదని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. అదేవిధంగా, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం వల్ల నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు. బాధిత రైతులకు ప్రైవేటు మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలని, భూమిపై ఆధారపడిన కౌలు రైతులకు కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో జరగనున్న ఔటర్ రింగ్ రోడ్డు బాధితుల సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వీటితో పాటు రానున్న మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని, జెండా ఆవిష్కరణలు చేయాలని సూచించారు. అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలను కూడా ఘనంగా



జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఉద్దంటి దుర్గారావు, బి. కోటేశ్వరి, గడ్డం అజయ్ కుమార్, సింహాద్రి సుమ, శివశంకరరావు, సత్యామారెడ్డి, డి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో రాయపూడి కిరణ్ ఆధ్వర్యంలో వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్ వితరణ

- **వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్ ను ప్రారంభించిన సత్యనారాయణ, వెంకట్రావు**

తాడేపల్లి, ఏప్రిల్ 9, మనం న్యూస్: రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో టి ఎన్ ఎస్ ఎఫ్ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు రాయపూడి కిరణ్ ఆధ్వర్యంలో సుమారు 10,000/- వేల రూపాయల విలువ గల వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్ ను గురువారం తాడేపల్లి ఏపీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థలో పనిచేస్తున్న ముఠా కార్మికులకు అందజేశారు. ముందుగా వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్ ను టీడీపీ మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలం ముఠా కార్మికుల దాహార్తిని తీర్చేందుకు ఈ వాటర్ కూలింగ్ ఫ్రిడ్జ్ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ముఠా కార్మికులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు దోప్పలపూడి జ్యోతి బస్,ఉండవల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి సంకురు ప్రశాంత్ రాజు, తాడేపల్లి మండల తెలుగు యువత నాయకులు గాదె వినయ్ కుమార్, తాడేపల్లి పట్టణ టిఎన్ ఎస్ఎఫ్ అధ్యక్షులు కంభం సాయి చంద్,రహీం,కూరపాటి సత్య, కూరపాటి సురేష్, కూరపాటి క్రాంతి,రాము,రాంబాబు,మణిమాల నాగరాజు, జాలాది కిరణ్,లాం నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# కోట శామ్యూల్ (సూపర్ స్టార్ కృష్ణ) కి నివాళులు అర్పించిన వెల్వడం వైఎస్ఆర్సీపీ నాయకులు తోట తిరుపతిరావు

మైలవరం ఏప్రిల్ 09 మనం న్యూస్: స్థానిక మండలం వెల్వడం గ్రామంలో కోట శామ్యూల్ అనారోగ్యం కారణంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట తిరుపతిరావు కోట శామ్యూల్ కి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో సందిపాము నాగేశ్వరరావు , తొమ్మండ్రు అబ్రహం, కోట సుందరరావు, ప్రత్తిపాటి శ్రీను, ప్రత్తిపాటి వెంకటరత్నం , ప్రత్తిపాటి దాసు, వంగూరి యోహాను, నల్లమోతు బాబ్జీ, మొండితోక భాస్కర్, ప్రత్తిపాటి రామారావు, నిమ్మకూరు రాజేంద్ర, దొండపాటి యిర్మీయా, పొదిలి చంటి, ప్రత్తిపాటి అర్జునరావు, మొండితోక జమలయ్య, ప్రత్తిపాటి శ్రీను, ప్రత్తిపాటి నాగేశ్వరరావు, ప్రత్తిపాటి కొత్త రామయ్య, ప్రత్తిపాటి నాని, ప్రత్తిపాటి రంగయ్య, ప్రత్తిపాటి నవీన్, ప్రత్తిపాటి సుశీల్, పచిగోళ్ల జాషువా, ముదునూరు చింటు, పాల్గొని కోట శామ్యూల్ కి నివాళులు అర్పించారు.



# జనగణన 2027కు సన్నద్ధం

- **గణకులు, పర్యవేక్షకులకు శిక్షణ ప్రారంభం**



**మంగళగిరి, ఏప్రిల్ 9, మనం న్యూస్:** మంగళగిరి-తాడేపల్లి ప్రాంతంలో జనగణన 2027 నిర్వహణకు ముందస్తు సన్నాహకంగా గణకులు (ఎన్యుమరేటర్లు), పర్యవేక్షకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ శిక్షణ ఈనెల 23 వరకు మంగళగిరిలోని వి.టి.జె.యం కళాశాలలో కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి కమీషనర్ అలీమ్ బాషా ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి మార్గదర్శకాలు అందించారు. జనగణన దేశాభివృద్ధికి కీలకమని, సేకరించే గణాంకాలు ప్రభుత్వ పథకాల రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రతి గణకుడు తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రజలతో సౌమ్యంగా వ్యవహరించి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని సూచించారు. డిజిటల్ విధానాల్లో డేటా సేకరణ, గోప్యత పరిరక్షణ, సమయపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు .ఫీల్డ్లో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు పర్యవేక్షకులు గణకులకు నిరంతరం మార్గనిర్దేశనం చేయాలని సూచించారు. శిక్షణలో ప్రశ్నావళి నిర్వహణ, గృహాల గుర్తింపు, డేటా నమోదు విధానాలపై నిపుణులు ప్రాయోగికంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, సెన్సస్ అధికారి జగన్నాథ్ పూరి, నగరపాలక సంస్థ సిబ్బంది, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు. జనగణన 2027ను విజయవంతంగా పూర్తి చేయడానికి సమన్వయంతో పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# నిరాడంబరంగా వసంత జన్మదినోత్సవం

**నందిగామ, ఏప్రిల్, 9 ( మనం న్యూస్ ):** మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు జన్మదినోత్సవ వేడుకలు ఆయన స్వగ్రామమైన ఐతవరంలోని నివాసంలో నిరాడంబరంగా గురువారం జరిగాయి. ఉదయాన్నే ప్రత్యేక పూజల్లో మాజీ హోం శాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు , ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వారి సతీమణి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి కేకును కట్ చేశారు.స్థానికులు, గ్రామస్తులు, ఆత్మీయులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, కూటమి నాయకులు, టీడీపీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్వయంగా కలిసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేకులు కట్ చేయించారు. మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా జమలాపురంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో, మైలవరం పట్టణంలోని అన్ని దేవాలయాల్లో వసంత కృష్ణప్రసాదు జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.



# మహిళా సాధికారతకు జిల్లా పరిషత్ కొత్త దిశ

- **జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ కుమార్ తో కలిసి నూతన షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక**

**మచిలీపట్నం: ఏప్రిల్ 09,(మనం న్యూస్):** మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత లక్ష్యంగా కృష్ణా జిల్లా పరిషత్ నూతన షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా మహిళలకు వ్యాపారావకాశాలతో పాటు జిల్లా పరిషత్కు ఆదాయ వనరు కలగనుందని జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పేర్కొన్నారు. గురువారం ఉదయం కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ ముంగిట నూతనంగా నిర్మించిన దుకాణాల సముదాయాన్ని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ కుమార్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ, మహిళా సాధికారతను దృష్టిలో ఉంచుకుని సుమారు రెండేళ్ల క్రితం ఈ భవనానికి మహిళా సాధికారత భవనంగా శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు చిన్న స్థాయి వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఈ దుకాణాలను వారికి కేటాయించేలా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మచిలీపట్నంలో 10 దుకాణాలు, అవనిగడ్డలో 12 దుకాణాలు మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహం కోసం సిద్ధం చేయబడ్డాయని, వీటి ద్వారా మహిళలు చిన్న వ్యాపారాలు ప్రారంభించి కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు, సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. దుకాణాల కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తామని చైర్పర్సన్ స్పష్టం చేశారు. త్వరలోనే పత్రికా ప్రకటన విడుదల చేసి, ఓపెన్ టెండర్ విధానం ద్వారా అర్హులైన వారికి దుకాణాలను కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా ఒకవైపు మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభించగా, మరోవైపు జిల్లా పరిషత్కు అదనపు ఆదాయం సమకూరుతుందని ఆమె తెలిపారు. ఈ ప్రాజెక్టు సామాజిక, ఆర్థిక పరంగా ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు సాకారం కావడానికి కృషి చేసిన జిల్లా పరిషత్ సీఈఓ, డిప్యూటీ సీఈఓ, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది సంబంధిత శాఖలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో డాక్టర్ జే అరుణ, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్ఈ రమణరావు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఈ నెల 11న జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి

**పూలే జయంతి రాష్ట్ర పండుగగా అధికారిక నిర్వహణ**

**విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం నిర్వహణ**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**అమరావతి, ఏప్రిల్ 9, మనం న్యూస్:** ఈ నెల 11న బడుగుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతబ్ది జయంతి ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పూలే జయంత్యోత్సవం నిర్వహించనున్నామన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కుల కోసం, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని ధారపోశారన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారన్నారు. ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి పూలే జయంత్యోత్సవం నిర్వహించనున్నామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు ఏలూరు జిల్లా హనుమాన్ జంక్షన్ కు చెందిన శిల్ప కళాకారులు రూపొందించిన జ్యోతిరావు పూలే విగ్రహ నమూనాలను తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత పరిశీలించారు. వాటిని రూపొందించిన కళాకారులను మంత్రి అభినందించారు. ఈ సమావేశంలో పలువురు కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, మల్లె ఈశ్వరరావు, ఎర్రిబోతు రమణరావు, వీరంకి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవంపై దాడి చేస్తే సహించేది లేదు



**మంగళగిరి, ఏప్రిల్ 9, మనం న్యూస్:** మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ (అభ్రా) ఛానల్ అధినేత వేమూరి రాధాకృష్ణపై ఈరోజు మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి స్వయంగా ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన దొంతిరెడ్డి వేమారెడ్డి రాధాకృష్ణ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల ఆత్మగౌరవానికి అండగా ఉంటుంది,' అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దొంతిరెడ్డి వేమారెడ్డి తో పాటు పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు ఆకురాతి రాజేష్ (మంగళగిరి టౌన్ అధ్యక్షులు), బుర్రముక్క వేణుగోపాల స్వామి రెడ్డి (తాడేపల్లి టౌన్ అధ్యక్షులు), నలి వెంకటకృష్ణ (మంగళగిరి రూరల్ అధ్యక్షులు), అమర నాగయ్య (తాడేపల్లి మండల అధ్యక్షులు), మరియు ఎం. సుధా రాణి, చిలువూరు ఫిలోమిన, సంకె సునీత, అగస్టిన్, బి. శాలిని, జోష్, ఉదర గోపి, ఈపూరి ఆదం, ఎండి. ఫిరోజ్, గౌస్, మదాల గోపి, కలకోటి సునీల్ కుమార్, తమ్మిశెట్టి గౌతమ్, దర్శి రమేష్, భీమిరెడ్డి శరణ్ కుమార్ రెడ్డి, సుబ్బారావు సుబ్బు, తదిబోయిన సుబ్బారావు, సమోసోనమ్మ, కట్టేపోగు భూషణం, రామకృష్ణారెడ్డి, మిట్ట నిర్మల, పున్నమ్మ, తుమ్మ రాంబాబు, నూతక్కి కిరణ్ వివిధ విభాగాల అధ్యక్షులు, మహిళా విభాగం ప్రతినిధులుభారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ఈ నిరసనలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# ప్రజలు రాకపోకలకు అడ్డంగా ఉన్న ఇసుక కంకరు 48 గంటల్లోగా తొలగించాలి నిర్మాణంలో ఉన్న భవన యాజమానులు నగర కమిషనర్




**నగర పాలక సంస్థ, గుంటూరు ఏప్రిల్ 9 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు నగరంలో ట్రాఫిక్ కి ప్రజల రాకపోకలకు అడ్డుగా రోడ్లపై ఉన్న ఇసుక కంకర వంటి మెటీరియల్ను వంటి భవన నిర్మాణ మెటీరియల్, వ్యర్థాలను 48 గంటల్లోగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేకుంటే నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందే తొలగించి, భారీ అపరాధ రుసుం విధిస్తారని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలను పారబోయడం నిర్మాణ సామాగ్రిని అడ్డదిడ్డంగా ఉంచి ట్రాఫిక్కు ఆటంకం కలిగించడంపై ప్రజల నుండి విరివిగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు నగరంలో ప్రజల రాకపోకలకు మరియు వాహన చోదకులకు ఎటువంటి ఇబ్బందులు కల్గించేలా రోడ్లను ఆక్రమించి వ్యర్థాలను వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశామన్నారు కొందరు గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం చేసుకున్నప్పటికీ నిర్మాణ సామాగ్రి రోడ్ల మీదనే వేస్తున్నారన్నారు నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై వ్యర్థాలను ఉంచితే పట్టణ ప్రణాళిక అధికారులు మరియు వార్డు కార్యదర్శులు తక్షణమే స్పందించి సదరు భవన యజమానులపై భారీగా అపరాధ రుసుం విధిస్తారని స్పష్టం చేశారు అలాగే భవన నిర్మాణ వ్యర్థాలను మున్సిపల్ అధికారులు సూచించిన నిర్ణీత ప్రాంతాల్లోనే పారబోయాలని సూచించారు.

# కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావుకు ఘన నివాళులు



గుంటూరు: ఏప్రిల్ 9 (మనం న్యూస్ ప్రతినిధి):భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భూ పోరాటాల ఆధ్యుడు చండ్ర రాజేశ్వరరావు 32 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గురువారం గుంటూరు కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్లో సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ చండ్ర రాజేశ్వరరావు తెలుగు రాష్ట్రాల్లో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రజల మనిషిగా, నిగర్వి నాయకుడిగా పేరుగాంచిన ఆయన తన జీవితాన్ని కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కుల సాధనకే అంకితం చేశారని పేర్కొన్నారు.కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామంలో సంపన్న రైతు కుటుంబంలో జన్మించిన చండ్ర రాజేశ్వరరావు, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో మెడిసిన్ విద్యాభ్యాసం చేశారు. విద్యార్థి దశలోనే సామాజిక చైతన్యంతో కమ్యూనిస్టు భావజాలం వైపు ఆకర్షితులై 1931లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ)లో చేరారు. తెలంగాణ సాయుధ పోరాటం (1946-51)లో కీలక పాత్ర పోషించి రైతాంగ ఉద్యమాలకు బలమైన నాయకత్వాన్ని అందించారు. 1964 నుంచి సుమారు 28 ఏళ్ల పాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. ఆరోగ్య కారణాల వల్ల 1992లో పదవి నుంచి తప్పుకున్నప్పటికీ ప్రజా ఉద్యమాల పట్ల తన నిబద్ధతను కొనసాగించారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1974లో సోవియట్ యూనియన్ నుంచి 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' అవార్డు లభించింది. కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ చండ్ర రాజేశ్వరరావు అత్యంత ధనిక కుటుంబంలో జన్మించి కూడా సాధారణ నిరాడంబర జీవితాన్ని గడిపారని అన్నారు ఆశయాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని సామాజిక న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గుంటూరు నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న గుండెబోయిన లక్ష్మి జి సురేష్ బాబు, నేనావత్ దేవానాయక్ చల్ల మరియదాసు విరిగినేని వెంకటేశ్వర్లు బి.వెంకటేశ్వర్ రెడ్డి జంగాల చైతన్య నగర సమితి సభ్యులు కోట్ల మరియదాసు ఆకిటి రామచంద్రుడు రాగం నాగరాజు కాసిం శ్రీనాథ్ కోటి వీరాంజనేయులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్ నాయకులు అమర్నాథ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ముప్పును తప్పించే హెచ్పీవీ టీకా

- విజయవంతంగా ముందుకెళ్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమం
- ఇబ్రహీంపట్నం పీహెచ్సీలో కార్యక్రమాన్ని పరిశీలించిన
- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ



విజయవాడ రూరల్,ఏప్రిల్,9,(మనం న్యూస్): ఒక్క టీకా పెద్ద ముప్పును తప్పిస్తుందని.. హెచ్పీవీ టీకా కార్యక్రమం విజయవంతంగా ముందుకెళ్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ అన్నారు. గురువారం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులతో కలిసి ఇబ్రహీంపట్నం పీహెచ్సీని సందర్శించారు. హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం అమలు తీరుతెన్నులను పరిశీలించారు. అదేవిధంగా కార్యక్రమంపై స్థానికుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకొన్నారు. సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) దేశంలో ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా ఉందని.. సమయానికి టీకా వేయడం ద్వారా ఇది పూర్తిగా నివారించగల వ్యాధి అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిర్దిష్ట మార్గదర్శకాల ఆధారంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం చురుగ్గా జరుగుతోందని వివరించారు. దేశంలోని బాలికలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును బహుమతిగా అందించేందుకు ఈ బృహత్తర కార్యక్రమం అమలవుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ రోణంకి గోపాలకృష్ణ, అడిషనల్ డైరెక్టర్ డా. సుబ్రమణ్యేశ్వరి, జేడీ డా. రమేష్, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# దైవం మానవ రూపంలో... అతిథిదేవో భవ!

## •జంపనిలో అన్నసంతర్పణ •ఆతా నిజాంబాబా సందేశం



జంపని, వేమూరు, ఏప్రిల్ 9 (మనం న్యూస్): మానవాళి మనుగడకు మహాత్ములు చూపిన సేవా మార్గం, షరతులులేని ప్రేమ తత్వమే ముఖ్యమని జంపని ఆతా నిజాం బాబా బోధించారు. జంపనిలో అఅఆఖిఖీఅ దర్బార్ షరీఫ్ అతా నిజాం బాబా ఆధ్వర్యంలో గురువారం రాత్రి 1500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూఫీ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా దివ్య ఆశీస్సులతో జంపని ఆతా నిజాం బాబా తన ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. షరతులు లేని ప్రేమ, కుల మతాలకు అతీతంగా మనవ సేవ, అన్నదానం అనే సూఫీ సూత్రాలను ప్రజల్లో విస్తరించడమే లంగర్ షరీఫ్ ముఖ్య ఉద్దేశమని ఆతా నిజాం బాబా చెప్పారు. మాటలతో గాని, చేతలతో గాని ఎవరికి హాని చేయకూడదు. సత్యం, ప్రేమ, కరుణ, సేవలే నిజమైన ఆధ్యాత్మిక మార్గం అని అన్నారు. జంపనిలో అఅఆఖిఖీఅ దర్బార్ కు విచ్చేస్తున్న ప్రతి ఒక్కరూ, భారతదేశ అభివృద్ధితో పాటు ప్రపంచ శాంతి, సోదరభావం కోసం ప్రార్థనలు చేయాలని ఆతా నిజాం బాబా కోరారు. ఈ సందర్భంగా సూఫీ సంతుల బోధనలను ఆయన ప్రస్తావించారు. ఖాజా మోయినుద్దీన్ చిస్తీ బోధనల ప్రకారం ఇతరులకు అన్నం పెట్టేవాడే ఉత్తమ మనిషి అని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప దానం అని సయ్యద్ బాబా తాజుద్దీన్ చెప్పారని వివరించారు. ఆహారం పంచితే ఆశీర్వాదం పెరుగుతుంది అని తమ గురుదేవులు సూఫీ మహ్మద్ అతావుల్లా షా తాజ్ ఖాదరీ బాబా తమకు బోధించారని, ఆ మార్గంలోనే తాము అన్నదానం నిర్వహిస్తున్నామని జంపని ఆతా నిజాం బాబా తెలిపారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో పేదలు, భక్తులకు ఆతా నిజాం బాబా భక్తి శ్రద్ధలతో స్వయంగా భోజనం వడ్డించగా, ఆయన కుమారులు అతా మహ్మద్ అలీ, షేక్ అతా మహ్మద్ మొయినుద్దీన్, అతా మహ్మద్ అతావుల్లా షా ఖాదరీ సేవాభావంతో వలంటీర్లుగా సేవలు అందించారు.





# అభయాంజనేయస్వామి సేవలో హోంమంత్రి అనిత



హనుమాన్ జంక్షన్ ;ఏప్రిల్ 9 ( మనం న్యూస్): హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీఅభయాంజనేయ స్వామి వారిని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు వేదపండితులు మంత్రికి ఆశీర్వచనాలందించారు. ఆలయ పాలకవర్గం ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు మంత్రికి అభయాంజనేయ చిత్రపటాన్ని బహుకరించారు. హోంమంత్రి అనితకు పుష్పగుచ్ఛం అందించి సాంప్రదాయబద్ధంగా చీర, సారెను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బహూకరించారు. మంత్రి వెంట ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, దెందులూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ గారపాటి రామసీత, మూల్పూరి సాయికళ్యాణి,వడ్డి వాసవి దేవి , గరికపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి(అఆ్రా) రాధాకృష్ణపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి

• బాలసాని కిరణ్

గుంటూరు జిల్లా ఏప్రిల్ 9( మనం న్యూస్ ప్రతినిధి): ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు గ్రామంలో గల పోలీసు స్టేషన్లో మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పై మరియు పార్టీలోని మహిళలపై వ్యక్తిగత దూషణలకు పాల్పడి తప్పుడు వార్తలు రాసిన ఆంధ్రజ్యోతి(అఆ్రా) రాధాకృష్ణపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రజ్యోతి పత్రికను వెంటనే రద్దు చేయాలని పత్తిపాడు పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కి పిర్యాదు చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బలసాని కిరణ్ కుమార్ ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళలు మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# పీఎం సూర్య ఘర్ పథకంతో పేదల ఇళ్లలో సోలార్ కాంతులు

- **రాష్ట్రంలో నెం. 1 స్థానంలో నరసరావుపేట నియోజకవర్గం**

నరసరావుపేట ఏప్రిల్ 9( మనం న్యూస్ ప్రతినిధి)ః ఎమ్మెల్యే చదలవాడ చొరవతో మారిన రొంపిచర్ల రూపురేఖలు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో రొంపిచర్లలో రూ. 2.21 కోట్లతో విద్యుత్ విప్లవం!విద్యుత్ శాఖ వారికి మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మరియు ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన నర్సారావు పేట శాసనసభ్యులు నరసరావుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది ఒకేరోజు 77 ఎస్ టి ఎస్ సి కిల్లకి సోలార్ ప్యానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సమర్థవంతమైన నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గవ్యాప్తంగా అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే పట్టుదలతో ఎమ్మెల్యే మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. ఇందులో భాగంగా రొంపిచర్ల మండలంలో కేంద్ర ప్రభుత్వ పీఎం సూర్య ఘర్ (ౡక ఖిఱుడ్ఙ ఎఙ్చుట) పథకం మరియు విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి భారీ ఎత్తున శ్రీకారం చుట్టారు. మండలంలోని 26 గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల సాధికారత కోసం సౌర ఫలకల ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి మొత్తం 1153 కనెక్షన్లకు గాను ఇప్పటికే 945 స్ట్రక్చర్ల ఇన్స్టాలేషన్ పూర్తయింది. 669 ఇళ్లలో సోలార్ మోడ్యూల్స్ అమర్చగా 674 గ్రామాల్లో సివిల్ పనులు విజయవంతంగా ముగిశాయి. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలు తగ్గడమే కాకుండా పర్యావరణ హితమైన సౌర శక్తితో పేద ప్రజల కరెంట్ బిల్లుల భారం గణనీయంగా తగ్గనుంది. ముఖ్యంగా సబ్బయ్యపాలెం గ్రామంలో 24 గంటల నాణ్యమైన త్రి-ఫేజ్ (3-ౡఏ) విద్యుత్ సరఫరాను అందించేందుకు ఎమ్మెల్యే గారి చొరవతో సుమారు రూ.1.13 కోట్ల భారీ వ్యయంతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 336 నూతన విద్యుత్ స్తంభాలు, 6 భారీ ట్రాన్స్ఫార్మర్లు (ృఖీఖు), మరియు సుమారు 31 కిలోమీటర్ల మేర లైన్ పనులు పూర్తి చేశారు. మొత్తంగా మండలవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సోలార్ ప్యానెల్స్ మరియు విద్యుత్ పనుల కోసం రూ. 2.21 కోట్లు వెచ్చించి విద్యుత్ రంగాన్ని పటిష్టం చేశారు.నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ నిరంతరం ప్రజల చెంత ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు నిజమైన ప్రజా నాయకుడు' అని నిరూపించుకున్నారు ఆయన విజన్ మరియు అభివృద్ధి కాంక్షను చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో కూడా నరసరావుపేట ప్రజలు అరవింద్ బాబు ని మళ్ళీ ఎమ్మెల్యేగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు ఆయన నాయకత్వంలో నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవడం ఖాయమని స్థానిక ప్రజలు మరియు నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఈఈ .ఏఈ .మండల పార్టీ ప్రెసిడెంట్లు మార్కెట్ యార్డ్ చైర్మన్. నాయకులు కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



# డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ అన్నదానంలో పాల్గొన్న టీడీపి యువ నాయకుడు బోండా సిద్ధార్థ

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 9( మనం న్యూస్)ః గురువారం గాంధీనగర్ ప్రభుత్వ వైద్యశాలలో, డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ అన్నదాన లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ పాల్గొన్నారు.నిరుపేదలకు అన్నదానం చేసి ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ఎంతో మానవీయమైన సేవగా నిలుస్తోందని ఆయన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ :- ప్రభుత్వం ఆసుపత్రి సమీపంలో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానం కార్యక్రమాన్ని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు, గత దాదాపు సంవత్సరం కాలంగా నిరంతరం కొనసాగుతున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ సుమారు 500 మందికి పైగా భోజనం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అన్నదానంలో భాగంగా అందించే ఆహారాన్ని ట్రస్ట్ సభ్యులు తమ ఇళ్లలో స్వయంగా తయారు చేసి, హోంలీ ఫుడ్గా అందరికీ అందించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తెచ్చిందన్నారు. అవసరంలో ఉన్నవారికి ప్రేమతో, సేవా భావంతో భోజనం అందించడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న విందు లక్ష్మి మరియు వారి మిత్రబృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలంటే మంచి హృదయం, అంకితభావం, మరియు బలమైన టీమ్ వర్క్ అవసరమని స్పష్టం చేశారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎక్కడ జరిగినా నెలలో కనీసం మూడు లేదా నాలుగు రోజులు అయినా పాల్గొని సంఘీభావం తెలపడం ద్వారా సేవ చేస్తున్న వారికి మరింత ఉత్సాహం, ధైర్యం లభిస్తుందని తెలిపారు. ప్రజల మద్దతు ఉంటే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించే అవకాశం ఉంటుందని అన్నారు.భవిష్యత్తులో ఈ అన్నదానం కార్యక్రమాన్ని నియోజకవర్గం మొత్తం



విస్తరించేలా, 21 డివిజన్లలో ఒకేసారి నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అలాగే వ్యక్తిగత సందర్భాలు అయిన పుట్టినరోజులు వంటి వేళల్లో ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేయాలని కూడా తెలిపారు.డొక్కా సీతమ్మ స్ఫూర్తితో సేవ చేస్తున్న ప్రతి ఒక్కరికి మరొక్కసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో ఎటువంటి సహాయం అవసరమైనా తమ పూర్తి సహకారం అందిస్తామని బొండా సిద్ధార్థ తెలిపారు.

# ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ అధికార కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు జన్మదిన వేడుకలు



విజయవాడ తూర్పు ఏప్రిల్ 9 ( మనం న్యూస్)ః ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ అధికారిగా కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు పుట్టినరోజు వేడుకలు కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.వీరంకి వెంకట గురుమూర్తి, సింహాద్రి కనకాచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వీర విధేయుడిగా పని చేసే కార్యకర్తని, పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని తనవంతు కృషి చేస్తాడని, పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీకి అంకితభావంతో పనిచేసే వ్యక్తి పామర్తి అన్నారు. నాయకులందరితో సఖ్యతగా ఉంటూ అందరి మన్ననలు పొందాడు అన్నారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ ప్రేరేపి, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంటి శివరాం ప్రసాద్ గౌడ్,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేరం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్, రాష్ట్ర నూరు బాషా వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాలాజీ, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సింగం వెంకన్న, రాష్ట్ర రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి మధుసూదన్ రావు, నాయకులు బత్తుల దుర్గారావు, గరిమెళ్ళ నరేంద్ర, బెజవాడ తిరుపతి గౌడ్, నమ్మి భాను ప్రకాష్, బొల్లా వెంకటేశ్వరరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నకు ప్రభుత్వ మద్దతు ధరపై కొనుగోలు చేయాలి

- **జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 09 (మనం న్యూస్) : గురువారం జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ సమావేశంలో మొక్కజొన్న రైతుల సమస్యలు ప్రధాన చర్చగా నిలిచాయి. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ గరికపాటి శ్రీదేవి మాట్లాడుతూ, ఇటీవల తుఫాన్ ప్రభావంతో మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. మొక్కజొన్న కంకి పోసుకున్న సమయంలో తుఫాన్ రావడంతో పంటలు నేలకొరిగి దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందన్నారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతులు వచ్చిన కొద్దిపాటి దిగుబడిని కూడా దళారులు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం క్వింటాల్కు రూ.2,400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు ఎక్కడా కొనుగోళ్లు ప్రారంభం కాలేదని తెలిపారు. రైతులు మరింత నష్టపోకుండా వెంటనే ప్రభుత్వమే ముందుకు వచ్చి ప్రకటించిన మద్దతు ధరకు మొక్కజొన్న పంటను మాక్ ఫెడ్ ద్వారా, సొసైటీ లలో కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు.



# లూలూ కంపెనీకి ఆర్టీసీ స్థలం కేటాయింపు రద్దు




**- ప్రజా పోరాట విజయం: లంకా గోవిందరాజులు**

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 9 (మనం న్యూస్ ) విజయవాడ పాత ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని లూలూ మాల్కు కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టులో వెనక్కి తీసుకోవడం ప్రజా పోరాటాలకు దక్కిన గొప్ప విజయమని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు లంకా గోవిందరాజులు పేర్కొన్నారు. నేతాజీ రోడ్డులోని చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో జి. కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన సిపిఐ 1వ, 28వ, 29వ డివిజన్ శాఖల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శులు యాదల మల్లికార్జునశివ, గడ్డొ రవికుమార్, ఐ.ఆంజనేయులు కూడా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లంకా గోవిందరాజులు మాట్లాడుతూ.. నగరం నడిబొడ్డున ఉన్న రూ. 400 కోట్ల విలువైన 4.17 ఎకరాల ఆర్టీసీ స్థలాన్ని, నిబంధనలకు విరుద్ధంగా 99 ఏళ్ల లీజుకు బడా కార్పొరేట్ సంస్థ అయిన లూలూకు కట్టబెట్టడం దుర్మార్గమని విమర్శించారు.ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం. 137 ద్వారా కారుచౌకగా ఈ భూమిని ధారాదత్తం చేయడాన్ని ప్రజలు, వామపక్షాలు, ప్రజా సంఘాలు ముక్తకంఠంతో నిరసించాయని గుర్తు చేశారు.రైతు నేత వడ్డే శోభనాద్రీశ్వరరావు వేసిన పిల్ (ౡఐఔ) తో పాటు, పౌర సమాజం చేసిన పోరాటం ధాటికి ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. హైకోర్టులో ఏజీ రాతపూర్వకంగా భూ కేటాయింపు ఉపసంహరణను తెలియజేయడం చారిత్రాత్మకం.ఒకవైపు ఆర్టీసీని దెబ్బతీస్తూ, మరోవైపు చిన్న, మధ్య తరగతి వ్యాపారుల పొట్టకొట్టేలా ఉన్న ఈ కేటాయింపును అడ్డుకోవడం ద్వారా సామాన్యులకు న్యాయం జరిగింది చట్టాలను ధిక్కరించి ప్రభుత్వ భూములను కార్పొరేట్లకు పంచుతూ ఉంటే కమ్యూనిస్టు పార్టీలుగా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం తన కార్పొరేట్ అనుకూల వైఖరిని మార్చుకోవాలని, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసంతో పాటు, విద్యా విధానం మీద, మెడికల్ మాఫియా మీద,సిపిఐ నిరంతరం పోరాడుతుందని ఈ సమావేశం ద్వారా తెలియజేశారు.

# విజయవాడ అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

**నగర పాలక సంస్థ అధికారులతో సమీక్షా సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

**త్వరలోనే నగరాభివృద్ధిపై సీఎంతో సమావేశం ఉంటుందని అధికారులకు తెలిపిన ఎంపీ**

**సీఎం దృష్టికి నగర సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపడతామని వెల్లడి**




విజయవాడ,ఏప్రిల్,9,(మనం ప్రతినిధి): విజయవాడ నగరంలో అభివృద్ధి పనులను పూర్తిచేసేలా అధికారులు దృష్టిసారించాలని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. నగరపాలక సంస్థ అభివృద్ధి పై అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) సమీక్ష సమావేశంను గురువారం నిర్వహించారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా నేతృతంలో జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, అన్ని విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై నగర అభివృద్ధి పనులను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నగరంలో నిలిచిన స్టాం వాటర్ డ్రైనేజీ పనులు, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం పై సమీక్ష నిర్వహించారు. స్టాం వాటర్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ఇప్పటికే రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ దృష్టి కి తీసుకెళ్లడం జరిగిందని ఎంపీ శివనాథ్ తెలిపారు. అదే క్రమంలో ప్రజలకు ఇబ్బంది , భారాలు లేకుండా నగరపాలక సంస్థ ఆదాయం మెరుగుదలపై ఎంపీ, అధికారులు సమీక్ష నిర్వహించారు. నగరంలో నగర పాలక సంస్థకు ప్రస్తుతం ఉన్న ఆదాయ వనరులు, కాంప్లెక్స్ల ద్వారా వచ్చే ఆదాయం, ఇంకా ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్న వాటిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. నగరపాలక సంస్థ సమన్వయంతో నగరంలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో ఎంపీ కేశినేని శివనాథ్ చర్చించారు. వాంబే కాలనీ , మధురానగర్ వద్ద రైల్వే వంతెనల నిర్మాణ పరమైన విషయాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలను ఎంపీ చేశారు. నగరంలోని కాల్వల బ్యూటిఫికేష్న ఎంపీ చిన్ని అధికారులతో చర్చించి ఏ విధంగా కాల్వల బ్యూటిఫికేషన్ చేయాలనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అతి త్వరలో విజయవాడ నగరపాలక సంస్థ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుతో సమావేశం ఉంటుందని అధికారులకు తెలిపిన ఎంపీ చిన్ని ఆ సమావేశం నాటికి నగర సమగ్ర అభివృద్ధిపై ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నగర అభివృద్ధిపై ఇప్పటికే సిద్ధంచేసిన డీపీఆర్ లోని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ....ఇటీవలే నగర పాలక సంస్థ గవర్నింగ్ కౌన్సిల్ పదవీ కాలం ముగియడంతో ప్రస్తుతం అభివృద్ధి పనులన్నీ అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయన్నారు. ఆ క్రమంలో నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రలతో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. విజయవాడ నగరానికి కావాల్సిన అవసరాలు మరియు చేపట్టాల్సిన పనుల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. నగర అభివృద్ధికి అడ్డంకులుగా ఉన్న సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, డిఎఫ్ఓ మాల్యాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్ రెడ్డి, సామ్రాజ్యం, గోపాలకృష్ణ, ప్రభాకర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ మిస్ట్‌తో కాలుష్యం కట్టడి!

- **నగరంలో వాయు నాణ్యత మెరుగుదలకు వీఎంసీ వినూత్న చర్యలు**
- **కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. జి.లక్ష్మీశ**



(విజయవాడ,మనం బ్యూరో): విజయవాడ నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు వినూత్న చర్యగా డ్రోన్ల ద్వారా నీటి తుంపర్లు (మిస్ట్) వెదజల్లే కార్య క్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం ఉదయం మహాత్మా గాంధీ రోడ్, అంబేద్కర్ స్మృతి వనం వద్ద ఈ కార్యక్రమాన్ని వీఎంసీ అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు వీఎంసీ ఆధు నిక సాంకేతికతను వినియోగిస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే మిస్ట్ వాహనాల ద్వారా ప్రతిరోజూ నీటి తుంపర్లు వెదజల్లుతున్నామని, ఇప్పుడు డ్రోన్ల వినియోగంతో ముఖ్య కూడళ్లు, అధిక రద్దీ గల ప్రాంతాల్లో మరింత సమర్థవంతంగా మిస్టు విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. డ్రోన్ల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాన్ని కవర్ చేయగలమని, దీంతో వాయు కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా ప్రజల ఆరోగ్య రక్షణకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. కె.అర్జునరావు, , అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. అన్నపూర్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు సమావేశం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 9 (మనం న్యూస్)** విజయవాడ గొల్లపూడి బీసీ భవన్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సమావేశం. ఈ సమావేశానికి నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్లు పాల్గొని, నాగవంశం సమాజ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం చర్చించిన అంశాలపై తీర్మానాలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది.అదేవిధంగా, నాగవంశ పరిణయ పరిచయ వేదిక కార్యక్రమం విజయనగరం నాగవంశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పాంప్లెట్లను చైర్మన్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో డైరెక్టర్లు అందరూ కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో బోని కుమార్ స్వామి , కాళ్ళ లక్ష్మణరావు , సిఎం రమణ , జరజాపు దిలీప్ , హనుమంత శంకర్ రావు , గాడు అప్పలనాయుడు గాడు సన్యాసినాయుడు , మడ్డు రామారావు. సురాల సత్యారావు , అనకాపల్లి విజయలక్ష్మి , అప్పికొండా అనంత్ కుమార్. కాళ్ళ సత్యవతి , కొండల శ్రీనివాసరావు పాల్గొన్నారు.అలాగే బీసీ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఉమాదేవి , సీనియర్ అసిస్టెంట్ రఘు మరియు ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై దండయాత్ర 2.0 నేపథ్యంలో నాల్గవ రోజు రాత్రి విస్తృత తనిఖీలు

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 9 (మనం న్యూస్ )ఈ విస్తృత తనిఖీలలో బాగంగా సౌత్ డివిజన్ పరిదిలో మత్తు పధార్థా ల అలవాటు పడిన వారిని గుర్తిచడం కోసం మెడికల్ కిట్స్ లతో తనిఖీలు.54 మందిని అనుమానీతులను తనిఖీ చేయగా 2 మందిని గుర్తించడం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ మరియు జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో జీరో టాలరెన్స్ టూ డ్రగ్స్ అనే నినాధంతో యువతను డ్రగ్స్ ముప్పు నుండి దూరం చేయడం మరియు సమాజాన్ని మత్తు పదార్థాల నుండి పూర్తిగా దూరం చేయడమే లక్ష్యంగా 34 రోజులపాటు 550 కిలో మీటర్ల 5 గురు మహిళా సిబ్బంది సైకిల్ యాత్ర చేస్తూ ప్రజల్లో డ్రగ్స్ వలన కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించడం జరిగింది.ఈ నేపథ్యంలో అవగాహన తరువాత కార్యాచరణలో బాగంగా పరీక్ష చేద్దాం - మత్తును వదిలిద్దాం అనే నినాధంతో ఈ డ్రగ్స్ పై దండయాత్ర 2.0 కర్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.దీనిలో బాగంగా పోలీస్ కమిషనరేట్ పరిదిలో 149 హాట్ స్పాట్స్ లను గుర్తించడం జరిగింది. ఈ 149 హాట్ స్పాట్స్ లలో 30 రోజుల పాటు 3,000 డ్రగ్స్ టెస్ట్ కిట్స్ ద్వారా రోజుకు 100 మంది చొప్పున అనుమానితులకు డ్రగ్స్ టెస్ట్ చేయడం జరుగుతుంది, స్వచ్ఛందంగా వచ్చి తనిఖీ చేసుకున్న వారిలో పాజిటివ్ వస్తే వారిని అడిక్షన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు . ఆదేశాల మేరకు డి. సి.పి. శ్రీ కృష్ణ కాంత్ పటేల్ . ఏ.సి.పి.సౌత్ కె.లతాకుమారి పర్యవేక్షణలో రాత్రి సమయంలో గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని హనుమాన్ పేట ఏరియాలో తనిఖీలను నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో మొత్తం 54 మంది అనుమానితులను పరీక్షించగా ఇద్దరికి మాధక ద్రవ్యాల అలవాటు ఉన్నట్లు సేవించినట్లు గుర్తిచడం జరిగింది. వీరిని డీ అడిక్షన్ సెంటర్ కు పంపడం జరుగుతుంది. మరల వీరిని తనిఖీ చేసిన సమయంలో కూడా వీరికి పాజిటివ్ వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది యువతను మాధక ద్రవ్యాల వినియోగ అలవాట్ల నుండి దూరం చేసి వారిని సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడే వ్యక్తులుగా తీర్చి దిద్దాడానికి పోలీస్ శాఖ ఈ భగీరథ ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది.ఈ కార్యక్రమంలో గవర్నర్ పేట ఇన్స్పెక్టర్ ఏ.నాగ మురళి.సౌత్ సబ్ డివిజన్ ఎస్.ఐ., సిబ్బంది పాల్గొన్నారు.

